క్లుప్తంగా

ఘనంగా భీమలింగేశ్వర స్వామి వారోత్సవాలు



హోమం చేస్తున్న భక్తులు

హుకుంపేట: ఉక్కుర్బ గ్రామంలో భీమలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం నుంచి సోమవారం వరకు ఆలయంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు, థింసా నృత్యాలతో సందడి చేశారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు లకె చిట్టిబాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల విద్యార్థులకు జాబ్‌మేళా రేపు

జి.మాడుగుల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి కూలీల విద్యార్థులకు బుధవారం ఉదయం 11 గంటలకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఎంపీడీవో డేవిడ్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల పిల్లలు 10వ తరగతి, ఆ పైన ఉన్నత విద్యార్హతతో ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశమైన 1981-82 బ్యాచ్ అడ్డతీగల జిల్లా పరిషత్ విద్యార్థులు

అడ్డతీగల: అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981-82 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులంతా సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 43 ఏళ్ల తరువాత కలుసుకున్న వీరంతా ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా బూరుగుపూడిలోని బేబీ రావు గార్డెన్ వేదికైంది. దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడిన వీరంతా నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సాయంత్రం వరకు సరదాగా గడిపారు.

యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ రమణ, తదితరులు

పెదబయలు: చదువుకున్న యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా పెంపొందించుకోవాలని స్థానిక ఎస్ఐ కె.రమణ అన్నారు. సోమవారం పెదబయలు మండలం రూడకోట పంచాయతీ కేంద్రంలో రబ్బీ కంప్యూటర్ 45 రోజుల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో యువతకు కంప్యూటర్‌పై శిక్షణ అందించడం ఆనందంగా ఉందన్నారు. రబ్బీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ యజమాని కేశవపడాల్‌ను అభినందించారు. పంచాయతీ కేంద్రంలో శిక్షణ నిర్వహణకు సర్పంచ్ కాతారి సురేష్‌కుమార్ మంచి తోడ్పాటు అందించారన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

రాజవొమ్మంగి: స్థానిక బస్టాప్ వద్ద అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. ఇక్కడ ఉన్న ఆంజనేయస్వామి ఆలయం ఎన్‌హెచ్516 రహదారి నిర్మాణంలో భాగంగా తొలగించారు. దీంతో ఈ ఆలయాన్ని పునర్నిర్మించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కంకణం కట్టుకున్నారు. ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, ఎంపీటీసీ సభ్యులు పెద్దిరాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పశువులను రోడ్లపై విడిచిపెడితే చర్యలు

గంగవరం : రోడ్లపై ప్రమాదాలకు కారణం అవుతున్న పశువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. జాతీయ రహదారిపై ఇటీవల పశువుల అడ్డు రావడం వల్ల చిన్న అడ్డపల్లి, పెద్ద అడ్డపల్లి, జడేరు సెంటర్, కుసుమరాయి సెంటర్ జంక్షన్ల సమీపంలో పలు ప్రమాదాలు జరిగాయని, రైతులు తమ పశువులను రోడ్లపై వదలకుండా చూసుకోవాలని సూచించారు. పశువులను రోడ్లపై విడిచిపెట్టితే చర్యలు తప్పవన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

- వాడవాడలా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు
- అంజలి ఘటించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, తదితరులు



అంబేడ్కర్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన మూల్ నివాస్ మేళాలో నివాళులర్పిస్తున్న నాయకులు



రేఖపల్లి సెంటర్‌లో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు మాచర్ల గంగులు

పెదబయలు: దేశంలో అణగారిన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతి వ్యక్తి అంబేడ్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు. పెదబయలు అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. అరడకోట, ఈదులపుట్టు, రూడకోట, లింగేటి గ్రామాల్లో కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ, ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, ఎస్ఐ రమణ, సంఘం నాయకులు చెండా భీమసుందర్, చెట్టి మత్స్య వరప్రసాద్, పాంగి పాల్గుణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాతారి సురేష్‌కుమార్, మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మాధవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనే అందరి ధ్యేయం

అరకులోయటౌన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే అందరి ధ్యేయం కావాలని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. సోమవారం జయంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంబేడ్కర్ సేవా సంఘం ప్రతినిధులు గోవర్దన్, నందో, సాంబశివరావు, జెడ్పీటీసీ శెట్టి రోషిణి, అరకులోయ, డుంబ్రిగుడ ఎంపీపీలు ఉషారాణి, బాకా ఈశ్వరి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిన్నారావు, జిల్లా కార్యదర్శి శెట్టి అప్పాలు, ఎంపీటీసీలు రామచందూర్, ఆనందరావు, యువజన నాయకుడు రేగం చాణిక్య, నాయకులు రాజరమేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు స్వాభి రామమూర్తి, పాంగి పరశురాం, ఎంఈవో త్రినాథరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు నాగేశ్వరరావు, అప్పలరాజు, ప్రకాష్‌రావు, తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ దళిత అంబేడ్కర్ కమిటీ గౌరవాధ్యక్షుడు రత్నరాజు, అధ్యక్షుడు చంద్రశేఖర ప్రసాద్, కార్యదర్శి రవి కుమార్, సభ్యులు లెనిన్‌రాజు, చంద్రరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అన్నసంతర్పణ చేశారు.

హుకుంపేట: మండల కేంద్రం హుకుంపేటతో పాటు మండలంలోని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కూడా రాజుబాబు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎస్ఐ సురేష్, ఎన్ఆర్ఈజీఎస్, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.



హుకుంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి అంజలి ఘటిస్తున్న ఎంపీపీ కూడా రాజుబాబు, అధికారులు

పాడేరు రూరల్: పాత పాడేరు జంక్షన్‌లో నాలుగు రోజుల పాటు మూల్ నివాస్ సంఘ్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ప్రభుత్వ జిల్లా ఏరియా ఆస్పత్రిలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరావు ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు సింహాచలం, దిలీప్‌కుమార్, భాస్కర్, జానకిరామ్, నగేష్, రవి కుమార్, కృష్ణారావు, రామకృష్ణ, రమణ, రాజు పాల్గొన్నారు.

గంగవరం : అంబేడ్కర్ జయంతి వేడుకలు వాల్మీక సంఘం గౌరవాధ్యక్షుడు వీరావత్తుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పాత గంగవరం అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ అక్కమ్మ, ఉపాధి ఏపీవో ప్రకాశ్, ఆర్ఐ లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

అడ్డతీగల: అడ్డతీగలలో జైభీమ్ సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి సీఐ నరసింహమూర్తి, ఎస్ఐ వినోద్, సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, జైభీమ్ సేవా సంఘం అధ్యక్షుడు చీకట్ల సామ్యూల్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీలేరు: గూడెం కొత్తవీధి మండలం సీలేరులో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పోస్టాఫీసు జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి జెన్‌కో ఇంజినీర్లు, కార్మికులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గో, ఎంపీటీసీ సాంబమూర్తి, సీఐటీయూ కార్యదర్శి విష్ణుకుమార్, పలువురు ఇంజినీర్లు సిహెచ్.సురేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీలేరులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జెన్‌కో ఇంజినీర్లు, కార్మికులు

కూనవరం: కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు ఎలిపె రమేష్ ఆధ్వర్యంలో టేకులబోరులో అంబేడ్కర్ విగ్రహానికి ప్రజా సంఘాలు, మాలమహానాడు కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుజ్జా విజయ, సర్పంచ్ సున్నం అభిరామ్, వివిధ పార్టీల నాయకులు ఆవుల మరియాదాస్, గుజ్జా బాబు, బరపటి ప్రకాశ్, పాయం వెంకయ్య, నరేంద్ర, మేకల నాగేశ్వరరావు, గద్దం వెంకటేష్, దుర్గారావు, యడ్ల నాగరాజు, జోడె సాంబశివ పాల్గొన్నారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, సర్పంచ్ పి.సింహాచలం, సచివాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. సీపీఎం నాయకులు ఎస్.సూరిబాబు, మేడిబోయిన చక్రరావు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, సచివాలయ సిబ్బంది రాజుబాబు, కుమార్, ఉపాధ్యాయులు దమంతి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: వై.రామవరం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివాసీ చైతన్య వేదిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, ఆదివాసీ సంఘ నేతలు గొర్లె శ్రీకాంత్, పల్లాల వెంకటరమణారెడ్డి, పల్లాల లింగారెడ్డి, ఆదివాసీ ఉపాధ్యాయ సంఘ నేతలు పుడిగి సత్యనారాయణ, లండా రాజుబాబు, పల్లాల లక్ష్మణరెడ్డి, పాస్టర్ పిట్ట గాబ్రియేల్, విద్యార్థులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి తహసీల్దార్ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ షణ్ముఖరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పలు పంచాయతీ కేంద్రాలు, గ్రామాల్లో అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు.



గంగవరంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ అక్కమ్మ, తదితరులు



రాజేంద్రపాలెంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఇతర నేతలు

ఎటపాక: లక్ష్మీపురంలో అంబేడ్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఎటపాక ఎస్ఐ అప్పలరాజు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తోటపల్లి సీపీఎం మండల కార్యదర్శి కాక అర్జున్, నాయకులు విగ్రహానికి పూలమాలలు వేశారు. నెల్లిపాకలో ఎటపాక మీడియా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. హోలిస్పిరిట్ ఆధ్వర్యంలో గౌరిదేవిపేటలో వేడుకలు నిర్వహించారు.

అడ్డతీగల: స్థానిక సీతపల్లి జంక్షన్‌లో అంబేడ్కర్ చిత్ర పటానికి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు సామిదాల రాజారమేష్, ఉపసర్పంచ్ ముప్పన శెట్టి శ్రీనివాసరావు, పార్టీ గంగవరం మండల ఇన్‌చార్జ్ చింతపల్లి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం/మోతుగూడెం: రంపచోడవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, సబ్ డీఎఫ్‌వో కల్పశ్రీ, సబ్ డీఎఫ్‌వో అనూష స్థానిక సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంపచోడవరం సెంటర్‌లో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బందం శ్రీదేవి, ఎంపీడీవో సుండం శ్రీనివాసుదొర అధ్యక్షతన అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మారేడుమిల్లిలో యువత ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజన నాయకులు గొర్లె నారాయణరావు, మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్‌ప్రసాద్(బాబీ) తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జి.మాడుగులలో అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజ్‌కుమార్



జి.మాడుగుల పోలీస్ స్టేషన్‌లో అంజలి ఘటిస్తున్న ఎస్ఐ షణ్ముఖరావు



గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్ఎం సింహాచలం, గిరిజన బాలికలు

- మోతుగూడెం జగదాంబ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి జెన్‌కో అధికారులు, కార్మికులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గతేడాది మల్లయ్య క్యాంపులో చెట్టుపై నుంచి పడి మరణించిన రామచంద్ర కుటుంబానికి రూ.2వేలు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఈఈ బాలకృష్ణ, వరప్రసాద్, డీఈలు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మోర్త బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్ నగర్ మహిళలు పెద్ద ఎత్తున ప్లకార్డులు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సీఐ సన్యాసినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పెద్దిరాజు.. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వీఆర్‌పురం: వీఆర్‌పురం మండలం రేఖపల్లి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు మాచర్ల గంగులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌కుమార్ ఏఎస్‌డీఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు, బోర్ర నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

డుంబ్రిగుడ: మండల కేంద్రంతో పాటు గుంటగన్నెల, డోమంగి, సర్రాయి, తూటంగి, అరకు పంచాయతీ కేంద్రాలలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గుంటగన్నెల, డోమంగి, తూటంగిలలో ఆయన విగ్రహానికి ఆయా గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డుంబ్రిగుడ, అరకులలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అరకులో ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ చటారి జానకమ్మ, సర్పంచ్ శారదా, డుంబ్రిగుడలో పోతంగి సర్పంచ్ వెంకటరావు, అంబేడ్కర్ సంఘం నాయకుడు టి.సుబ్బారావు, ఉద్యోగ సంఘం నాయకుడు శెట్టి త్రినాథరావు, పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి శెట్టి అప్పలరాజు, శ్రీను, సంజీవ్, స్వామి, రవీంద్ర, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కన్నయ్య, బాలకృష్ణ, బాజ్జి, తదితరులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- మండల కేంద్రం డుంబ్రిగుడలో 50 ఏళ్లుగా అంబేడ్కర్ జయంతి వేడుకలను పండుగలా మూడు రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీ. ఏజెన్సీ 11 మండలాల్లో డుంబ్రిగుడలో అంబేడ్కర్ జయంతి అంటే ఎంతో ప్రత్యేకత ఉంది. అలాంటిది ఈ ఏడాది హైవే రోడ్డు నిర్మాణంతో విస్తరణ పనుల కారణంగా ప్రధాన రహదారి పక్క ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించారు. ఇందు కోసం నష్ట పరిహారంగా పంచాయతీ ఖాతాలో సుమారు రూ.25 వేలు జమ చేశారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు హైవే అధికారులతో మాట్లాడి ప్రధాన మూడు రోడ్ల గుంటసీమ జంక్షన్‌లో డివైడర్ ఏర్పాటు చేసి అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఉద్యోగలు, గ్రామస్తులు, మేధావులు కోరుతున్నారు.



అరకులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు



రంపచోడవరంలో జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శిరీష, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, సబ్ డీఎఫ్‌వో అనూష



రాజవొమ్మంగి ఎంపీడీవో కార్యాలయంలో..



అడ్డతీగలలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, తదితరులు



అడ్డతీగలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఐ నరసింహమూర్తి



డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద అంజలి ఘటిస్తున్న సిబ్బంది, విద్యార్థులు

వలస కార్మికుడికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

రంపచోడవరం: పోలవరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ సైట్‌లో మృతి చెందిన వలస కార్మికుడు పరం నాయక్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పె కిరణ్ డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కనీస జాగ్రత్తలు తీసుకోకుండా కూలీల మరణాలకు కారణమైన కంపెనీ బాధ్యులపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ సైట్‌లో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు ఫర్మ్ నాయక్(33) పని చేస్తున్న క్రమంలో కటింగ్ మిషన్ మెడకి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో మృతుని మరణంపై వివరాలు తెలుసుకున్నారు. పార్టీ నాయకులు మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్, కంభం శాంతిరాజు, తదితరులు పాల్గొన్నారు.



రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో వివరాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

గంజాయి రవాణా జోలికి పోవద్దు


వై.రామవరం: గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాల జోలికి పోయి జైలు పాలు కావొద్దని సీఐ నరసింహమూర్తి సూచించారు. వై.రామవరం వారపు సంతలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో పాటు ట్రైనీ ఎస్ఐలకు సోమవారం స్థానిక ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గంజాయి అక్రమ రవాణాలో అసలు నేరస్తులు తప్పుకుని, అమాయక గిరిజనులను బలి చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం పోలీసు శాఖ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు నాగరాజు, దినేష్, జగదీష్, సంధ్య, బషీర, భాగ్యశ్రీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



వై.రామవరం వారపుసంతలో అవగాహన కల్పిస్తున్న సీఐ నరసింహమూర్తి

మారెమ్మ ఉత్సవాలు ప్రారంభం

సీలేరు: మారెమ్మతల్లి 53వ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సీలేరుకు చెందిన పైడిరాజు ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. 15న అగ్నిగుండం, 27న ప్రధాన పండగ, 30న మరు పూజతో ఉత్సవాలూ ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మారెమ్మ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పతాకావిష్కరణలో పాల్గొన్న భక్తులు

గ్రామాల్లో దోమల మందు పిచికారీ

రంపచోడవరం: గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోధకాలు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో ఐఆర్ఎస్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుండం శ్రీనివాసుదొర తెలిపారు. దీనిలో భాగంగా మూడు టీములుగా దోమల నివారణ స్ప్రేయింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు నరసాపురం, ఈతలపాడు, ఆకూరు పంచాయతీల్లో దోమల మందు పిచికారీ చేశారు.

ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే పర్యటన రేపు

గంగవరం : గంగవరంలో జరిగే ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(బాబు), మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిల పర్యటన, వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. తొలిత బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల పరిషత్ సమావేశానికి ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(బాబు) హాజరవుతారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల పాత గంగవరంలో పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుందన్నారు.

గ్రామ సభలతోనే సమస్యల పరిష్కారం

పాడేరు రూరల్ : గ్రామ సభల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సర్పంచ్ సీదరి రాంబాబు తెలిపారు. మండలంలో డి.గొందూరు పంచాయతీ కేంద్రంలో సోమవారం గ్రామసభ నిర్వహించి ప్రజ సమస్యలపై చర్చించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పంట కాలువల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. వివిధ గ్రామాల నుంచి ప్రధాన సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాసు, పీసా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. వరసిద్ధి వినాయకుడి కల్యాణం

ఎటపాక: మండలంలోని గన్నవరం గ్రామంలో వరసిద్ధి వినాయకుడి కల్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకుడికి లక్ష గరికార్చన, సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయకుడి కల్యాణం కనుల పండుగగా జరిపించారు. ముందుగా వెంకటనర్సయ్య స్వామిజీ ఆధ్వర్యంలో మహాయాగ కార్యక్రమం నిర్వహించారు. గణపతి పూజ, ప్రధాన కలశ స్థాపన, అగ్నిమథన, ధ్వజారోహణం, సూర్య హోమాలు చేశారు.

విద్యుత్ మీటరు లేకుండా మోటారు నిర్వహణ

కొయ్యూరు: విద్యుత్ మీటరు ఏర్పాటు చేయకుండా రక్షిత మంచినీటి పథకాన్ని నిర్వహించడంతో ఈపీడీసీఎల్ విజిలెన్స్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో వారం నుంచి రాజేంద్రపాలెం ప్రజలు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. మోటారుకు విద్యుత్ మీటరు లేని విషయాన్ని తనిఖీలకు వచ్చిన విజిలెన్స్ అధికారులు గమనించి సరఫరాను నిలిపివేశారు. సోమవారం రాజేంద్రపాలెం సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో మహిళలు తాగునీటి సమస్యపై గళమెత్తారు. వెంటనే మీటరుకు దరఖాస్తు చేస్తున్నామని, సరఫరాను పునరుద్ధరించాలని సర్పంచ్ సింహాచలం కోరారు. దీనిపై ఏఈ నాగేశ్వరరావును సంప్రదిస్తే మీటరు ఏర్పాటు చేసిన తరువాత సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు.



మీటరు లేకుండా నిర్వహిస్తున్న మోటారు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్ :
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com